# గ్రామాలలో పోలీసు అధికారుల 'పల్లె నిద్ర',,





**స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికలే లక్ష్యం,,**

**శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించడమే లక్ష్యం,,,**

**ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలతో పోలీస్ యంత్రాంగం భాగస్వామ్యం,**

**కడప, మేజర్ న్యూస్**

శాంతిభద్రతల పరిరక్షణ, స్వేచ్ఛాయుత, ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా కడప జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ 'పల్లె నిద్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని పోలీస్ యంత్రాంగం మొత్తం భాగస్వాములయ్యేలా కార్యాచరణను రూపొందించారు. ఇందులో భాగంగా అసాంఘిక శక్తుల ఆట కట్టించడంతో పాటు ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ ఆయా గ్రామాల్లో ప్రజలకు గ్రామ సభలు నిర్వహించి ,ఎన్నికలపై ఎస్.ఐ నుండి ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రోజుకో పల్లెలో గ్రామ సభ నిర్వహించి గ్రామస్థులతో విస్తృతంగా చర్చిస్తారు. అలాగే గ్రామాల్లోని సమస్యలను కూడా తెలుసుకుంటారు. గ్రామంలో అసాంఘిక శక్తులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. గ్రామాల వారీగా డేటాను సేకరించి నమోదు చేసుకుంటారు.

**పోలీస్ స్టేషన్ల వారీగా 'పల్లె నిద్ర',**

పోలీస్ స్టేషన్ల వారీగా అధికారులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరిస్తారు. జైలు నుంచి విడుదలై వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు స్థానికేతరులపై కూడా ఓ కన్నేసి ఉంచుతారు. అనంతరం ఆ గ్రామంలోనే నిద్రిస్తారు.

**డేటా సేకరణ,,,**

వివిధ కేటగిరీలుగా గ్రామాల వారీగా పోలీస్ అధికారులు సమాచారాన్ని సేకరిస్తారు. ఆ డేటాను నమోదు చేసుకుంటారు. సదరు డేటా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి జిల్లా ఎస్.పి కార్యాలయం వరకూ అందుబాటులో ఉంటుంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ఏదైనా సమస్య తలెత్తినా, ఘటన జరిగినా వెంటనే స్పందించి కార్యాచరణకు ఉపక్రమించేందుకు ఈ డేటా ఉపయోగపడనుంది.

**శాంతిభద్రతల పరిరక్షణ.. అసాంఘిక శక్తుల కట్టడి,,**

**జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్,,**

అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ పల్లె నిద్ర కార్యక్రమాన్ని రూపొందించాం. ఇందులో మొత్తం పోలీస్ యంత్రాంగం భాగస్వామ్య మవుతుంది. ప్రతి గ్రామానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు దోహద పడుతుంది. ప్రతి రోజు ఆయా గ్రామాలకు వెళ్లి గ్రామ సభలు నిర్వహించడం, 'స్పందన' లో సమస్యల పరిష్కారం, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాల సందర్శన, పీస్ కమిటీ సమావేశాలు, గ్రామ సర్వే, పోలింగ్ కేంద్రాల పరిశీలన, చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. మున్ముందు సత్ప్రవర్తనతో మెలగక పోతే కఠిన చర్యలు తీసుకుంటాం. బల హీన వర్గాలు నివసించే ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది సందర్శించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటేసేందుకు తాము అండగా ఉన్నామని భరోసా కల్పించడంతో పాటు ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లోను కావద్దని సూచిస్తున్నాం.

**ప్రతి రోజు ఆయా గ్రామాలకు గ్రామ సభలు, 'స్పందన' లో సమస్యల పరిష్కారం, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాల సందర్శన, పీస్ కమిటీ సమావేశాలు, గ్రామ సర్వే, పోలింగ్ కేంద్రాల పరిశీలన, చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారికి పోలీస్ అధికారుల కౌన్సిలింగ్ ఇస్తూ పోలీస్ అంటే ప్రజల కు భద్రత కల్పించడం తో పాటు బాధ్యత కూడా తెలియజేస్తున్నారు.**

## మహాశివరాత్రి కి అన్ని ఏర్పాట్లు పూర్తి

**బ్రహ్మోత్సవ పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే, ఎంపీ**

**రాజంపేట, మేజర్ న్యూస్**



శ్రీ కామాక్షిత్రేతేశ్వరస్వామి మహాశివ రాత్రి బ్రహ్మోత్సవ పోస్టర్లను రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మరియు రాజ్యసభ్య సభ్యులు మేడా రఘునాథ రెడ్డి ఆవిష్కరించారు.సోమవారం రాజంపేట ఎమ్మెల్యే కార్యాలయం నందు రాజంపేట మండలం లోనీ హత్యరాల గ్రామం వెలసిన శ్రీ కామాక్షిత్రేతేశ్వరస్వామి వారి మహాశివ రాత్రి ఈనెల నాలుగో తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ని మరియు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి ని ఆహ్వానం పత్రాన్ని హత్యరాల ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకట సుబ్బారెడ్డి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మరియు రాజ్యసభ సభ్యులు చేతులు మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈడిగపాలెంలో ఆయుష్మాన్ భారత్ ప్రారంభం

**వైయస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ప్రముఖులు**



**రాజంపేట, మేజర్ న్యూస్**

రాజంపేట పట్టణంలోని ఈడిగపాలెం వార్డులో 80 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన ఆయుష్మాన్ భారత్ డా. వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాన్ని రాజంపేట శాసనసభ్యులు శ్రీ మేడా వేంకటమల్లికార్జున్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి, జిల్లాపరిషత్ ఛైర్మెన్ అకెపాటి అమరనాథ్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మెన్ పోలా శ్రీనివాస రెడ్డి సోమవారం ప్రారంభించారు.అనంతరం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి మాట్లాడుతూప్రజల సంక్షేమం, ఆరోగ్యం ప్రత్యే దృష్టి పెట్టిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదముల తెలిపారు.ప్రజా సంక్షేమ ప్రదాత, నిత్య కృషీవలుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని ,ఈ రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, పట్టణ ప్రజలు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి దండ్రులపై దాడి చేసిన వ్యక్తికి అరదండాలు

**-మీడియా సమావేశంలో డిఎస్పి ప్రసాద్ రెడ్డి...**

**మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :**



తల్లి దండ్రులపై దాడికి పాల్పడ్డ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అరదండాలు విధించారు. నిందితుడి అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి, సీఐ యువరాజు కథనం మేరకు వివరాలు ... మదనపల్లి నీరు గట్టువారిపల్లెలోని అయోధ్య నగర్లో కాపురం ఉంటున్న వృద్ధ దంపతులు వెంకటరమణారెడ్డి లక్ష్మమ్మలు బి. కొత్తకోట మండలం, బయప్ప గారి పల్లి పంచాయతి, గుంతవారిపల్లి నుంచి బ్రతుకు దెరవు కోసం వచ్చరన్నారు. వీరికి నలుగురు సంతానం కాగా రెండవ కొడుకు శ్రీనివాసులు రెడ్డి ఆస్తి పంపకాల విషయమై గత కొంత కాలంగా తల్లి దండ్రులతో గొడవ పడుతున్నాడన్నారు. ఈ క్రమంలో శనివారం అయోధ్య నగర్ లో ఉంటున్న తల్లిదండ్రులు వెంకటరమణ, లక్ష్మమ్మలను ఆస్తిలో వాటాలు పంచాలని నిలదీసి, మాట మాట పెరిగి తనకు ఆస్తిలో వాటాలు పంచడంలో వివక్ష చూపించారని శ్రీనివాసులురెడ్డి విచక్షణ కోల్పోయి తల్లిదండ్రులపై దాడి చేసి చితకబాదా దన్నారు. వయో వృద్ధులైన తల్లి తండ్రి అని కూడా చూడ కుండా కాళ్లతో ఎదపై తన్నుతూ, జుట్టు పట్టి లాగి చేతులతో కొట్టడంతో ఆ వృద్ధ దంపతులు తీవ్రంగా గాయపడి నట్లు తెలిపారు. ఘటనపై బాధితుల ఫిర్యాదుతో టూ టౌన్ సీఐ యువరాజు, ఎస్సై వెంకటసుబ్బయ్య, పోలీసులు రంగ ప్రవేశం చేసి నిందితుని అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం శ్రీనివాసులు రెడ్డి పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామని డిఎస్పీ తెలిపారు.

## రైల్వే కోడూరు తాహసిల్దారు గా ఆర్. శివరాముడు

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్**



రైల్వే కోడూరు మండల తాహసిల్దారు గా శివరాముడు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కలెక్టరేట్ ఆఫీస్ నుంచి బదిలీ అయ్యి ఇక్కడికి వచ్చారని రెవిన్యూ సిబ్బంది తెలిపారు. నిష్పక్షపాతంగా సేవలు అందిస్తామని తాహసిల్దార్ తెలియజేశారు.

# పేద వారి కల నిజం చేసిన ఘనత జగనన్నదే

## పెనగలూరు లో పట్టాల పండుగ

## హాజరైన కొరముట్ల శ్రీనివాసులు

**పెనగలూరు, మేజర్ న్యూస్**

ప్రతి పేద వాడి కల నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ది అని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు.

సోమవారం రైల్వే కోడూరు పెనగలూరు మండలంలో జగనన్న ఇళ్ళ రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమం కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించే లక్ష్యంగా నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని, మండల పరిధిలోని పలు పంచాయతీలలో పేదంలందరికీ ఇల్లు పథకం కింద ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నందుకు ఆనందంగా ఉందని, సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు పట్టా మంజూరు చేయడం జరిగిందని,సీఎం ప్రజలందరికీ సంక్షేమం, విద్యాభివృద్ధి, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని ఆయన అన్నారు. మహిళలకు ఎన్నో రకాల పథకాలను అందిస్తూ



ప్రతి మహిళకు సొంత ఇల్లు ఉండాలని కలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కి దక్కుతుందని, ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాల ద్వారా లబ్ధి పొందడమే కాకుండా ఇల్లు రిజిస్ట్రేషన్ చేసి వారికి పూర్తి హక్కులు కల్పించడం జరిగిందనీ, రోడ్లు డ్రైనేజీలు విద్యుత్, మంచినీటి వసతి ఇతర వసతులు కల్పించి, లేఅవుట్లు అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డి, మండల తాహసిల్దార్ సిహెచ్ ఇంద్రాణి, డిప్యూటీ తాహసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో తుమ్మలూరు హరి ప్రసాద్ రెడ్డి, ఏవో పద్మభూషణ్ రెడ్డి, స్థానిక నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# హెల్త్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్**



రైల్వే కోడూరు పట్టణం నందు నూతనంగా నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు మౌలిక వసతులు,సదుపాయాలను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీలేని నాణ్యతతో కూడిన సేవల ప్రజలకు అందించాలని, ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, పట్టణ కన్వీనర్ రమేష్, హాస్పిటల్ డైరెక్టర్ రత్తయ్య, రామ కృష్ణయ్య, వైసీపీ సీనియర్ నాయకులు నాగరాజా, ఎంపీటీసీ రవుఫ్, పుష్పలత, డాక్టర్లు బ్రహ్మకుమారి ,శాంతకుమారి, ధన శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న మదనపల్లెలో వాల్మీకి/బోయ శంఖారావసభ

## - జయప్రదం చేయాలని వాల్మీకి సంఘాల నాయకుల పిలుపు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**

వాల్మీకి/బోయల ఎస్టీ పునరుద్ధరణ కోసం వాల్మీకి సంఘాలన్నీ రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని వివిధ వాల్మీకి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం పట్టణంలోని రాగిమాను సర్కిల్ వద్ద గల వాల్మీకి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి వాల్మీకి ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశమే లక్ష్యంగా మార్చి 24వ తేదీన అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం నందు పెద్దఎత్తున వాల్మీకి బోయల శంఖారావసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సభకు గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు భారీసంఖ్యలో వాల్మీకి/బోయలు కదలి రావాలని,తద్వారా ఎస్టీ జాబితా పునరుద్ధరణను సాధించుకుందామని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా సభ నిర్వహణకు కమిటీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గౌరవ అధ్యక్షులుగా నల్లబోతుల సుదర్శన్ బాబు,అధ్యక్షులుగా పొదల నరసింహులు,ఉపాధ్యక్షులుగా బొగ్గిటి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు అండ్ మీడియా ఇంచార్జిగా నాగినేని గోవిందు, వర్కింగ్ ప్రెసిడెంటుగా మేకల విజయ్ మోహన్,ప్రధాన కార్యదర్శిగా మక్కినేని వేణుగోపాల్,కోశాధికారిగా ముత్తరాసి హరికృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గంపల గంగరాజు,కార్యదర్శిగా బొమ్మనపల్లి లక్ష్మన్న,అధికార ప్రతినిధిగా పూలకుంట్ల హరిబాబు,గౌరవసలహా దారులుగా చిప్పిలి చెంద్రాయప్ప, ప్రచార కార్యదర్శిగా మారా కృష్ణమూర్తి,సహాయ కార్యదర్శిగా చెన్నం వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా తలారి కృష్ణప్ప,సహాయ కార్య దర్శిగా కోట రమణ,సహాయ కార్యదర్శిగా పొద్దుటూరు కమలాకర్, కార్యవర్గ సభ్యులుగా చెన్నం నాగలను నియమించారు.

# శ్రీమల్లేశ్వర స్వామి ఆలయంలో ఆరంభంమైన మహాశివరాత్రి వేడుకలు

## - ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :**



తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం,అంగళ్లు విశ్వం కళాశాల మల్లయ్య కొండపై వెలసిన శ్రీమల్లేశ్వర స్వామి ఆలయంలో మహ శివరాత్రి వేడుకలు మొదలయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణ మూర్తి పేర్కొన్నారు.సోమవారం నూతన రథంలో నంది వాహనంపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు ప్రారంభం కాగా 7వ తేది గురువారం రాత్రి వరకు కొనసాగి కొండకు చేరుతుందాన్నారు. 8వ తేది మహాశివరాత్రి పండుగను పురస్కరించు కొని ఆలయంలో గోపూజ, గంగాపూజ,రుద్రాభిషేకం,తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం భారత నాట్యం, కూచిపూడి నృత్యం, స్వామి వారి కల్యాణోత్సవం,రథోత్సవం భజన కార్యక్రమాలు,చాందినీ బండ్లు, కోలాటంతోపాటు తిరుణాల అత్యంత వైభవంగా జరుగుతుందని తెలిపారు. శనివారం దీపస్తంభముపై భారీ కర్పూర హారతి,తీర్థ ప్రసాద వినియోగం,భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.రాత్రి హెూమాలు,పూజలు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయన్నారు.కావున ఈ శివరాత్రి వేడుకల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఆ పరమశివుడి కృపాకటాక్షానికి పాత్రలు కావాలని కోరారు

# తన తండ్రి జ్ఞాపకార్థం వెలుగు సంస్థలో అన్నదానం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**

మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థకు సోమవారం మదనపల్లె భగత్ సింగ్ చేనేత కార్మిక సేవాసమితి సెక్రటరీ ఎం.మురళి ఆయన సతీమణి వసంత మరియు కుటుంబ సభ్యులు విచ్చేశారు.వసంత తండ్రి డి.వెంకటప్ప జ్ఞాపకార్థమై వెలుగు చిన్నారులు,వృద్ధులకు మురళి మరియు కుటుంబ సభ్యులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.తదుపరి వసంత పుట్టిన రోజు సందర్భంగా అందరికి చాక్లెట్లు పంచి పెట్టారు.అనంతరం వెలుగు ప్రత్యేక పాఠశాల, వెలుగు వృద్ధాశ్రమాన్ని సందర్శించి చిన్నారులను మరియు వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగు సంస్థను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని,ఎటువంటి సహాయసహకారాలైన అందించడానికి ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం నందు భగత్ సింగ్ చేనేత కార్మిక సేవాసమితి సెక్రటరీ ఎం.మురళి,వారి సతీమణి వసంత, కుటుంబ సభ్యులు ,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది,చిన్నారులు మరియు వృద్దులు,తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఆదేశాలు భేఖాతార్

## - రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం- న్యాయం చేయాలని బాధితుడు వేడుకోలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :**



తహసిల్దార్ ఆదేశాలను భేఖాతరు చేస్తూ తమకు కేటాయించిన ప్లాట్ నందు మరొకరు ఇళ్లు నిర్మిస్తున్నారని బాధితుడు ఎం.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో 15 వార్డు పరిధిలోని సర్వేనెంబర్ 528 మరియు 542లో హౌసింగ్ అండ్ మున్సిపాలిటీ తరఫున 14 నెంబరు ప్లాటును అప్పటి ఎమ్మెల్యే షాజహాన్ బాషా లెటర్ ద్వారా ఎస్.షాకీర్ అలీ భార్య ఎస్.షాకీరా పేరిట మంజూరు చేశారు.2013లో ఆంధ్రప్రదేశ్ విభజన నేపథ్యంలో హౌసింగ్ బిల్లులు మంజూరు కాకపోవడంతో అక్టోబర్ 13,2022 షాకీర్ అలీ ఆ సైట్ ను తనకు ఇష్టపూర్వకంగా విక్రయించారన్నారు.అయితే జనవరి 24,2024వ తేదీన రామారావు కాలనీ చెందిన నాగరాజు మరియు కొంతమంది వ్యక్తులు వచ్చి ఆ సైట్ తమదని గొడవకు దిగారన్నారు.ఇరువర్గాల వారు పోలీస్ స్టేషనుకి వెళ్లి ఫిర్యాదు చేశామన్నారు.మళ్లీ 27వ తేదీ ఆ సైట్లో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించారన్నారు.దీంతో 29వ తేదీన స్పందన కార్యక్రమంలో మదనపల్లి ఆర్డీవోకు విక్రయించిన వ్యక్తి,తాను ఫిర్యాదు చేశామన్నారు.మధ్యలో కొంతమంది పెద్దమనుషులు తహసిల్దార్ కార్యాలయంలో సరిచూసుకొని ఎవరికి ఉంటే వారు కట్టుకోవాలని సూచించారన్నారు.ఫిబ్రవరి 1,2024వ తేదీన బీకేపల్లి వీఆర్వో పరిశీలించి ఆ సైట్ తనకే వర్తిస్తుందని,ఇళ్లు కట్టుకోవాలని సూచించారన్నారు.ఫిబ్రవరి 7,2024న మరోసారి తహసీల్దార్ వద్దకి వెళ్లగా ప్రస్తుతం ఎన్నికల హడావుడి ఉన్నందున ఎన్నికలు అయ్యేంతవరకు ఆ సైట్ వద్దకు ఎవరూ వెళ్ళవద్దని ఆదేశించారన్నారు.అయితే మార్చి 03,2024వ తేదీ రాత్రి ఇటుకలు వేసి రేకులు వేశారన్నారు.ఇప్పటికే దీనిపై సబ్ కలెక్టర్,తహసిల్దార్,డీఎస్పీ సిఐలకు ఫిర్యాదు చేశామన్నారు.కావున తన స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# మాజీ ఎమ్మెల్యే జి.శంకర యాదవ్ కు న్యాయం జరగాలి

**- పార్టీకి ఆయన చేసిన సేవలను టిడిపి అధిష్టానం గుర్తించాలి**

**- తెదేపా పెద్దమండ్యం మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ**

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :**

కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి మాజీ ఎమ్మెల్యే శంకర యాదవ్ చేసిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి ఆయనకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పెద్దమండ్యం మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. సోమవారం పెద్దమండ్యం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకుల,కార్యకర్తలతో కలిసి శంకరన్న న్యాయం జరగాలి,ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ 2019లో ఓటమి తర్వాత తంబళ్లపల్లి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలపై దాడులు,దౌర్జన్యాలు,అక్రమ కేసులు పెరిగిపోయాయన్నారు. అలాంటి పరిస్థితుల్లో కార్యకర్తలకు తాను ఉన్నానంటూ జి.శంకర్ భరోసానిస్తూ అండగా నిలబడ్డారన్నారు. నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయాలనే పెద్దిరెడ్డి కుటుంబ అరాచకాలు,కుట్రలకు ఎదురొడ్డి నిలబడి టిడిపి శ్రేణుల్లో ధైర్యాన్ని నింపిన వ్యక్తి శంకర్ యాదవ్ అని కొనియాడారు.ఇక పార్టీ కార్యక్రమాలైనా బాదుడే బాదుడు,ఇదేం కర్మ,భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించా రన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రను ముందుండి నడిపించాడన్నారు. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి ఆయన అండగా నిలబడ్డారని,ఇప్పుడు పార్టీ ఆయనకు అండగా నిలబడాలని అవసరం ఉందన్నారు.తెలుగుదేశం పార్టీ మరియు విధానాలకు తాము వ్యతిరేకం కాదని,కొత్తవారికి టికెట్లు కేటాయించడం వలన పార్టీకి నష్టమే తప్ప లాభం చేకూరదన్నారు.ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదని



మరోసారి అధిష్టానం నియోజకవర్గంలో ఐవిఆర్ఎస్ సర్వే చేసి ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని టికెట్ కేటాయింపు నిర్ణయం తీసుకోవచ్చునన్నారు. నియోజకవర్గంలో బీసీ ఓటు బ్యాంకు అధికంగా ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న ఉంచుకొని బీసీ సామాజిక వర్గానికి చెందిన జి.శంకర్ యాదవ్ కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని వారు ముక్తకంఠంతో నినదించారు .తాము ఇప్పటికీ, ఎప్పటికీ శంకర్ యాదవ్ తోనే ఉంటామని, ఆయనతో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నటరాజ్ నాయక్,మండల ఉపాధ్యక్షుడు నారా శ్రీనివాసులు,యూనిట్ ఇంఛార్జిలు రఘునాథ్ యాదవ్,ఎల్ఐసీ శ్రీనివాసులు,మధుకర్ యాదవ్,ప్రదీప్,టీఎన్ఎస్ఎఫ్ విభాగం బోడెం భాను యాదవ్,రాజంపేట మీడియా కో-ఆర్డినేటర్ మైసూరు శ్రీనివాసులు,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, రఫీ,పాపేపల్లి రఫీ,వీర ఓబులేసు,రవి నాయక్,ఎక్స్ సర్పంచ్ బాషా, సుధాకర్ నాయుడు,భాస్కర్,బాబాజన్,రమేష్, శంకర,ఉదయ్ భాస్కర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దన్న, తులసీధర్ నాయుడు,చిన్న రెడ్డిబాషా,మోహన,రమణయ్య,రమణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రైస్తవుల సంక్షేమానికి వైఎస్సార్సీపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకుంటాం**

**- వైకాపా జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు జాన్ బాబు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో క్రైస్తవులకు మేలు చేసే విధంగా మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నారని వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు అన్నారు.సోమవారం స్థానిక వైఎస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాస్టర్లకి గౌరవ వేతనం పెంపు,చర్చి నిర్మాణాలకు జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా చేయడం,క్రైస్తవులకు ఎస్సీ కుల ధృవీకరణ,క్రైస్తవ సమాదులకు ప్రహరీ గోడల నిర్మాణం,ప్రతి నియోజకవర్గంలో క్రైస్తవ భవన నిర్మాణం,పలు అభివృద్ధి కార్యక్రమాలతో ఆర్థిక భద్రత వంటి కార్యక్రమాలతోపాటు వైఎస్ఆర్సిపి త్వరలో విడుదల చేయనున్న మేనిఫెస్టోలో మరిన్ని పొందుపర్చునున్నదని వైయస్సార్సిపి అన్నమయ్య జిల్లా క్రైస్తవ విభాగం నుండి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలన్నింటిని ప్రతి బూత్ కమిటీ,ప్రతి మండలంలో విస్తృతంగా ప్రచారం చేయడం,మహా సభలు ఏర్పాటు చేయడం,పాస్టర్లు సమావేశాలు ఏర్పాటుతోపాటు జిల్లాలోని క్రైస్తవ కమిటీ సభ్యులు 42 మంది,రాష్ట్ర సభ్యులు ఇద్దరు కలసి విస్తృత ప్రచారం చేస్తామని ప్రకటించారు.మదనపల్లి నియోజకవర్గంలో దాదాపు మూడు వేల మంది క్రైస్తవ ఓటర్లను నేరుగా కలుసుకొని రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,మదనపల్లి నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా నిస్సార్ అహమ్మద్ ను గెలిపించుకుంటామని ప్రకటించారు.త్వరలో జరగనున్న పాస్టర్ల సదస్సు,క్రైస్తవుల సదస్సుకు రాష్ట్ర క్రైస్తవ కోర్ కమిటీ చైర్మన్ వై.ఎస్.విమలా రెడ్డి,బాలస్వామి,క్రైస్తవ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ,రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ లు హాజరు కానున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రైస్తవ విభాగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఇట్లో చోరీలకు పాల్పడ్డ నిందితుడు అరెస్ట్..

**-157 గ్రాముల బంగారు,200 గ్రాముల వెండి, బైకు సీజ్...**

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**



ఇంట్లో చోరీకి పాల్పడ్డ నిందితున్ని సోమవారం సాయంత్రం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి, సీఐ శేఖర్ కథనం మేరకు.. నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, అక్కం పేటకు చెందిన ఎస్. అజారుద్దీన్(23) మండలం లోని అంకిశెట్టిపల్లి లోని నారాయణమ్మ ఇంట్లో ఈ నెల 7న చోరీ చేశాడని తెలిపారు. బాదుతురాలి ఫిర్యాదుపై 8న కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని స్థానిక తట్టివారి పల్లి జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం అరెస్టు చేసి, అతని వద్ద 157 గ్రాముల బంగారు,200 గ్రాముల వెండి, బైకు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో ప్రతిభ కనబరిచిన సీఐ శేఖర్ ఎస్ఐ రవికుమార్, వెంకటేష్, ఇది పార్టీ రాఘవరెడ్డి, హర్ష తదితరులను డిఎస్పీ అభినందించారు

# 22వ వార్డులో అట్టహాసంగా ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం

**- హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**

పట్టణంలోని 22వ వార్డు సచివాలయం నందు కౌన్సిలర్ ముబీనా సలీం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు జగనన్న ఇంటి పట్టాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మానూజా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన చేస్తున్నారని, అందులో భాగంగా నవరత్నాలు సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేసి పేదవాడి సొంతింటి కలను సాకారం చేశారని కొనియాడారు.వైకాపా పాలనలో అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని కితాబునిచ్చారు.అనంతరం కౌన్సిలర్ ముబీనా మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,చైర్ పర్సన్ మనూజా రెడ్డిల సహకారంతో 22వ వార్డును అన్నివిధాల అభివృద్ధి చేశామన్నారు.అదేవిధంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నిస్సార్ అహ్మద్ లను గెలిపించుకుందామని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం 100 లబ్ధిదారులకు జగనన్న ఇంటి పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఇర్ఫాన్ ఖాన్,సలీం,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు

# మిట్స్ కళాశాలలో ఘనంగా వరల్డ్ ఇంజనీర్స్ డే



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**

మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మదనపల్లె నందు సోమవారం వరల్డ్ ఇంజనీర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ,ఎన్నో ప్రాజెక్టుల రూపశిల్పి అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ప్రతి ఇంజినీర్‌ను ఈ సందర్భంగా సత్కరించడం జరుగుతుంది.ఇంజనీరింగ్ మరియు విద్యా రంగంలో మోక్షగుండం సహకారం గణనీయమైంది.ఆధునిక భారతదేశంలో ఆనకట్టలు,రిజర్వాయర్లు మరియు హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఇంజనీర్‌గా ఆయన పరిగణించబడతారు అని అన్నారు.ఇంజనీరింగ్ రంగంలో నూతన పరిశోధనలు దేశ అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలని,విద్యార్థులు అల్లాంటి పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు.మల్టీ డిసిప్లినరీ పరిశోధనలపై ప్రతి ఒక్కరు దృష్టిపెట్టాలని ఆయన అన్నారు.సహజవనరుల వినియోగము మరియు పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు కృషిచేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్,ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాజంపేటలో నారీ శక్తి వందన్

**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్**



రాజంపేట పార్లమెంట్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు నారి శక్తివంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోడీ గారు మహిళల కోసం చేపట్టి నటువంటి వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది ఇందులో భాగంగా మహిళలకు 33% రిజర్వేషన్, త్రిపుల్ తలాక్ , ముద్ర యోజన, స్టాండప్ ఇండియ, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జన్ధన్ యోజన వంటి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీశ్ స్వామి, మహిళా మోర్చా కోశాధికారి కొండూరు వెంకటసుబ్బమ్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్, నాగరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# హాల్ మార్క్ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలి

## - జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి వెల్లడి

**రాయచోటి,మేజర్ న్యూస్ :**



బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్ మార్క్ ఉండే వస్తువులను మాత్రమే గ్రామపంచాయతీలో కొనుగోలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.ధనలక్ష్మి పేర్కొన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయం రాయచోటి నందు సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బి.కొత్తకోట,గాలివీడు,చిన్నమండెం,చిట్వేల్ మరియు మధ్యాహ్నం కలికిరి,కలకడ,కె.వి.పల్లి,గుర్రంకొండ మండలాలకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మీ మాట్లాడుతూ బీఐఎస్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాల కోసం కొనుగోలు చేసే సిమెంటు, స్టీలు, వ్యవసాయ పనిముట్లు, స్టేషనరీ, ఎలక్ట్రికల్ కేబుల్స్, పివిసి పైప్స్, మాస్కులు, గ్యాస్ స్టవ్,ప్రెజర్ కుక్కర్ తదితర వస్తువులకు తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్ మార్క్ వుండే వస్తువులను కొనుగోలు చేయాలని సూచించారు. వస్తువుల కొనుగోలు,వ్యాలిడిటీ తదితర ముఖ్యమైన అంశాలను బీఐఎస్ కేర్ యాప్ ద్వారా అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీ అధికారి వారితో పాటుగా అప్సిర్డ్ రిసోర్స్ పర్సన్స్,డివిజనల్ పంచాయతీ అధికారి రాజంపేట,మదనపల్లిలు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సు మార్చి 07,2024వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయం రాయచోటి నందు నిర్వహించబడునన్నారు.జిల్లా కలెక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారము ఆయా మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచులు హాజరై శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆమె సూచించారు.

# మేము సిద్ధం – మా బూత్ సిద్ధం

## వైకాపా ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్**



పులి వెందుల మున్సిపాలిటీ పరిధి లోని స్థానిక మిస్సమ్మ బంగ్లా సచి వాలయం పరిధిలోని 118 & 119 పోలింగ్ బూత్ లకు సంబంధించి మేము సిద్ధం – మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులు లుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ రాష్ట్ర డైరెక్టర్ల హాలు గంగాధర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ , బూత్ కన్వీనర్లు బూత్ కమిటీ మెంబర్లను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు బూత్ కమిటీ అలాగే బూత్ కమిటీ ఎలా పనిచేయాలి అన్నదానిపై దిశ నిర్దేశం చేయడం జరిగింది అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైఎస్ అవినాష్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఏర్వ వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, చాగలేటి జయ, బంగారు అంగడి నవీన్, మెకానిక్ శేఖర్ మిగతా బూత్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎపి విఆర్ఏ వెల్ఫేర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం ముందస్తు అరెస్ట్

**అట్లూరు ,మేజర్ న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రెవెన్యూ శాఖలో చిరుద్యోగులుగా పనిచేస్తున్న విఆర్ఏ లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అలాగే దీర్ఘకాలికంగా ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దాదాపు 13 డిమాండ్లతో కూడిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా మంగళవారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన 30 గంటల నిరాహార దీక్షలకు ప్రభుత్వ అనుమతి లేదంటూ ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం కు పోలీసులు నోటీసులు ఇచ్చి సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారని ఆయన తెలిపారు

# కబడ్డీ పోటీల విజేతలకు నగదు బహుమతి అందించిన వేముల మండల కన్వీనర్, వేముల ఎంపీపీ

**వేముల మేజర్ న్యూస్:**



వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు గత మూడు రోజులుగా వేముల మండలం వైఎస్సార్సీపీ అధ్వర్యంలో అట్టహాసంగా చేపట్టిన మండల స్థాయి కబడ్డీ పోటీ లలో విజేతలుగా నిలిచిన వేముల టీమ్స్ కి వైఎస్సార్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ లు నగదు బహుమతి లను సోమవారం ఉదయం అందించారు. వైఎస్సార్సీపీ అధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను శనివారం నుంచి నిర్వహించారు.సోమవారం ఉదయం ఫైనల్ లో వేముల కి చెందిన శివారెడ్డి టీమ్,అలాగే వేముల కి చెందిన వెంకటేశ్ టీమ్ లు తలపడగ శివ టీమ్ విజేతగా నిలిచింది.

కబడ్డీ పోటీలలో విజేత శివ టీమ్ కి 15 వేల రూపాయలు ను వేముల వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వెంకటేష్ రన్నర్స్ టీమ్ కి వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి 10 వేల రూపాయలను,అలాగే 3వ స్థానం గిందిపల్లి టీమ్ కి 5 వేలు,4 వ స్థానం వేముల టీమ్ కి 4 వేల రూపాయలను టీమ్ సభ్యులకు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ నగదు బహుమతి లను ఏర్పాటు చేశారు.వీటిని వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆటల పోటీలలో గెలుపు ఓటములను సమానం గా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి,కో ఆప్షన్ మండి మా పీర,దుగ్గన్న గారి పల్లి సర్పంచ్ చెన్న రెడ్డి,వేమ నారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ రాఘవ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ అశోక్,రమేష్,హరి, ఆర్గనైజర్ లు చల్లా సునీల్ కుమార్, శివ రెడ్డి,కొడాలి నాని,వెంకటేష్, హరి,ఇమ్ము, భరత్, సన్నీ ఉన్నారు.

# సీఎం జగన్ పాలన జనరంజక పాలన..

## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ

**వేముల మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన జన రంజక పాలన అని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల గ్రామ సచివాలయం నందు అవ్వా తాతలు, అక్కాచెల్లెళ్లకు ప్రేమతో జగనన్న ప్రభుత్వం ,కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుక ను వారు పంపిణీ చేశారు.వేముల గ్రామ సచివాలయం పరిధిలో కొత్తగా 15 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు కావడంతో, లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ నీ స్థానిక వేముల గ్రామ సచివాలయం వద్ద వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వేముల ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్,సర్పంచ్ నాగప్ప,వైస్ సర్పంచ్ జర్మియ లతో కలిసిపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని , వైయస్సార్ పెన్షన్ కానుక, పెన్షన్ల పెంపు ద్వారా మండల వ్యాప్తంగా అవ్వ తాత లు వితంతువులు ఒంటరి మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని, వారు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచుకుంటూ 3000 చేశారు అని, మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెర వెర్చరు,అని,రాజన్న పాలనను గుర్తు చేస్తున్నారు అని , తండ్రికి తగ్గ తనయుడిగా అనేక సంక్షేమ పథకాలు సృష్టించి, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సులోచన ,మహిళ పోలీస్ కల్యాణి,డిజిటల్ అసిస్టెంట్ సుప్రజ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శశి , వాలంటీర్లు ఇమ్రాన్ రవి సాయి, సుమలత, గౌతమి, , షరీఫ్, ఉన్నారు

# గ్రామ సచివాలయ ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ...

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మర్చి 4 :**



పెద్దమండ్యం మండలంలోని గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉన్న గ్రామ సచివాలయ పశువైద్య సిబ్బందిని ఉద్యోగ నియమాయక పత్రాలను ఎంపీడీవో వెంకటరమణయ్య సోమవారం అందజేశారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ఎంపిక చేయడం జరిగింది ,ఇందులో భాగంగా సి గొల్లపల్లి గ్రామ సచివాలయానికి బి సురేంద్రనాయక్, సిద్దవరం గ్రామ సచివాలయానికి ఎం గౌతమి ,నత్తి బొబన్నగారిపల్లి గ్రామ సచివాలయానికి బౌముక్త ,బంగ్రేవు గ్రామ సచివాలయానికి బి బాబు నాయక్ కు నియమాత పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వరరావు ,యు ఆర్ డి జనార్ధన్ ,సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు

# ఆరవ వారం బిజెపి ఆధ్వర్యంలో అన్నదానం

**సుండుపల్లె మేజర్ న్యూస్**



సుండుపల్లి మండలం మండల కేంద్రంలోని బస్ షెల్టర్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆరవ వారం అన్నదాన కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు సహకారంతో సుండుపల్లి బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు సోమవారం జరిగే వారపు సంతకు మండలం లోని 14 గ్రామాల నుండి ప్రజలు వస్తూ ఉంటారు వీరికి భోజన సదుపాయాలు కల్పించాలని సంతకు వచ్చే వారితోపాటు యాచకులు కూలీల కు అన్నదానంతో సంతృప్తి చెందుతారు అన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జి వెంకటరామరాజు ఓబిసి బిజెపి మండల అధ్యక్షులు గొడ్డిళ్ల శ్రీనివాసులు యువమోర్చా మండల నాయకులు రామచంద్ర నాయుడు ప్రసాద్ రాజు గ్రామ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని 250 మందికి అన్నదానం నిర్వహించారు

